

కలెక్టర్‌ను కలిసిన చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కే వి చౌదరి, కార్యదర్శి రఘురాం రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌ను కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. కెవి చౌదరి మాట్లాడుతూ వ్యాపారుల అభివృద్ధి కోసం ఎంఎస్ఎంఈ, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. వ్యాపారస్తులకు సింగల్ విండో పద్ధతిలో అనుమతులు ఇవ్వడం పట్ల దానిపై కలెక్టర్ జెసితో చర్చించారు. అందుకు కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ వ్యాపారుల అభ్యున్నతికి తమ వంతు కషి చేస్తామని పేర్కొన్నారు. వ్యాపారులను సజావుగా వ్యాపారం నిర్వహించుకోవడానికి తగిన సహకారం జిల్లా కలెక్టర్ నుంచి అందించాలని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కె.వి చౌదరి కోరారు

కీచక మృగంపై.. కన్నెర్ర

బాలిక తల్లిదండ్రులు, కుటుంబాన్ని పరామర్శిస్తున్న దాసరి జనార్ధన్

- మహిళ, విద్యార్థిసంఘాల నిరసన
- రూ.10 లక్షలు ప్రకటించిన సిఎం
- సమీప బంధువే కీచ(హంత)కుడు
- నేడు కెవిబిపురానికి హోంమంత్రి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ (తిరుపతి జిల్లా)

'చాక్లెట్, లేస్ తీసిస్తా' అని చెప్పి చిన్నారి (3)ని చిదిమేసిన సమీప బంధువు సుశాంత్ (22) కీచక మృగాన్ని కఠినంగా శిక్షించాలని ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పుత్తూరు అంబేద్కర్ సర్కిల్ వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. వలస కుటుంబాల్లో పిల్లలకు రక్షణ లేదనడానికి ఈ ఘటనే ఉదాహరణ. బాధిత కుటుంబాన్ని ఓదార్చి ప్రభుత్వం తరపున హోంమంత్రి అనిత ఆదివారం మధ్యాహ్నం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియోను అందించనున్నారు. బాలికపై అత్యాచారం ఘటన వడమాలపేట మండలం ఎఎంపురం (అబ్బికండ్రిగ) పంచాయతీ యానాది కాలనీలో ఈ ఘటన చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.

ఎఎంపురం పంచాయతి యానాదికాలనీకి చెందిన బాలికను అదే కాలనీలోని సమీప బంధువు సుశాంత్ (22) 'చాక్లెట్, లేస్ తీసిస్తా' అని చెప్పి శుక్రవారం సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో పొదల్లోకి తీసుకెళ్లి దారుణంగా రేప్ చేశాడు. చిన్నారి భయంతో పారిపోవడానికి ప్రయత్నించడంతో హత్యచేసి అక్కడే పూడ్చి పెట్టేశాడు. చిన్నారి కోసం తల్లిదండ్రులు వెతుకులాడి విచారించగా, విషయం శనివారం తెల్లవారుజామున వెలుగులోకి వచ్చింది. చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నిందితుడు సుశాంత్ పోలీసుల

అదుపులో ఉన్నాడు. ఎస్‌పి సుబ్బరాయుడు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. తిరుపతి ఆర్డీవో, వడమాలపేట తహశీల్దార్ పుత్తూరు ప్రభుత్వాసుపత్రికి విచ్చేసి మృతదేహాన్ని పరిశీలించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు సి.ఆర్.రాజా, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య, చిత్తూరు పార్లమెంటరీ యువత ఉపాధ్యక్షులు చినబాబు, పట్టణాధ్యక్షులు గాలి జీవరత్ననాయుడు, చిత్తూరు పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగంరెడ్డిలు పుత్తూరు ప్రభుత్వాసుపత్రికి చేరుకుని చిన్నారి తల్లిదండ్రులను పరామర్శించారు.

నిందితుని కఠినంగా శిక్షించాలి : ఎంఎల్ఎ

నిందితుని కఠినంగా శిక్షించాలని నగరి నియోజకవర్గ ఎంఎల్ఎ గాలి భానుప్రకాష్ ఆదేశించారు. అమెరికా పర్యటనలో ఉన్న ఎంఎల్ఎ ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు. చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తుందని ఎంఎల్ఎ వెల్లడించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు సిఆర్ రాజా 20వేలు, మహిళా నాయకులు అరుణ రూ.5వేలు దహన ఖర్చులకు అందజేశారు. ఎంఎల్ఎ ఆదేశాల మేరకు మృతదేహాన్ని వేదవ్యాస విద్యాసంస్థ అధినేత వేద నారాయణబాబు సహకారంతో మనోహర్‌రాజు ఛారిటబుల్ ట్రస్టు వాహనం ద్వారా ఉచితంగా వారి స్వగ్రామమైన కెవిబిపురం మండలానికి చేర్చారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రూ.10 లక్షలు ప్రకటించిన సిఎం

చిన్నారిపై హత్యాచారానికి పాల్పడిన ఘటనను తెలుసుకున్న సిఎం చంద్రబాబునాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హంతకునిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, రూ.10 లక్షల రూపాయలను బాధిత కుటుంబానికి అందజేయాలని కలెక్టర్ వెంకటేశ్వర్‌ను ఆదేశించారు. ఆదివారం మధ్యాహ్నం రాష్ట్ర హోంమంత్రి బాధిత కుటుంబానికి రూ.10 లక్షల చెక్కును అందజేయనున్నారు.

మానవ మృగాన్ని శిక్షించండి : ఎస్ఎఫ్ఐ, సిఐటియు, ఐద్వా

అబ్బి కండ్రిగ గ్రామపంచాయతీ యానాది కాలనీలో జరిగిన ఘోరాన్ని అందరూ ఖండించాలని, మూడున్నర సంవత్సరాల చిన్న బాలికపై సుశాంత్ అనే యువకుడు లైంగికంగా అనుభవించి చంపేసి పాతి పెట్టిన వైనం అత్యంత అరాచకం అని ఎస్ఎఫ్ఐ, సిఐటియు, ఐద్వా నాయకులు ఉద్ఘాటించారు. అనాదిగా ఎస్టి ఎస్సి లపై దారుణాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. బాధిత కుటుంబానికి 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, వారి కుటుంబంలో ఇద్దరికీ తిరుమల తిరుపతి దేవస్థానం నందు ఉద్యోగాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అక్బర్, రవి, సిఐటియు నేతలు వెంకటేష్, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వినోద్, నరేంద్ర, హర్షద్, గణేష్ పాల్గొన్నారు.

సుశాంత్‌ను శిక్షించాలి : సిపిఎం

కెవిబిపురం మండలం ఓల్లూరు యానాదికాలనీకి చెందిన మధు భార్యబిడ్డలతో స్థానికంగా పనులు లేక, అత్తగారి ఊరైన ఎఎంపురంలో ఉంటూ కూలి పనులకు దంపతులు వెళ్లారు. చిన్నారిని అమ్మమ్మ దగ్గర వదిలారు. అదే కాలనీకి చెందిన కామాంధుడు బాలికకు మాయమాటలు చెప్పి రేప్ చేసి హత్య చేశాడన్నారు. చిన్నారిపై ఘాతుకానికి పాల్పడిన దుర్మార్గుని ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్ విజ్ఞప్తి చేశారు. బాలిక కుటుంబీకులను దాసరి జనార్ధన్ పరామర్శించారు. నేరాలకు అలవాటు పడిన వారికి తప్పు చేయాలంటే భయభ్రాంతులకు గురయ్యేలా శిక్ష ఉండాలన్నారు. అపుడే న్యాయ వ్యవస్థపై, పోలీసులపై ప్రజలకు నమ్మకం ఉంటుందన్నారు. ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి రూ.25 లక్షల ఆర్థిక సాయం ఇవ్వాలని, బతుకుదెరువు కోసం సొంత గ్రామంలో ఐదు ఎకరాల భూమి, ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

ఆంధ్రాలో ఆడవాళ్లంటే అంత అలుసా : ఆర్‌కె రోజా

నిత్యం ఏదో ఒకచోట మహిళలు అఘాయిత్యాలకు, రేప్‌లకు గురవుతున్నారని, ఆంధ్రాలో ఆడవాళ్లంటే అంత అలుసా అని మాజీ మంత్రి ఆర్‌కె రోజా దుయ్యబట్టారు. ఆడవాళ్లపై



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఆర్‌కె రోజా

అత్యాచారాలు జరుగుతున్నా పట్టించుకోని అసమర్ధ ప్రభుత్వమన్నారు. నిత్యం యువత మద్యం, గంజాయి మత్తులో ముంచెత్తుతున్నారని, అఘాయిత్యాలను పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారన్నారు. చంద్రబాబు టివి షోలు, పవన్‌కల్యాణ్ షూటింగ్‌లు, హోంమంత్రి సొల్లు మీటింగ్‌లతో కాలం గడిపేస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

నేడు హోం మంత్రి ఎస్టీ కాలనీకి రాక

కెవిబిపురం : మండలంలోని ఒళ్లూరు ఎస్టీ కాలనీకి హోంమంత్రి అనిత ఆదివారం రానున్నారు. బాలిక తల్లిదండ్రులను పరామర్శించనున్నారు. స్వయంగా రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియోను ప్రభుత్వం తరపున అందజేయనున్నారు. కీచకుని చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని భరోసా అందించనున్నారు.

పునరుత్తేజమే 'లక్ష్య'మా..!

వైసిపి ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా భూమన నేడు అట్టహాసంగా ప్రమాణ స్వీకారం తిరుపతికి రానున్న పార్టీ ప్రముఖులు

భూమన ప్రమాణ స్వీకారోత్సవ సభకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

వైఎస్‌ఆర్ కాంగ్రెస్ చిత్తూరు, తిరుపతి ఉమ్మడి అధ్యక్షులుగా టిటిడి మాజీ ఛైర్మన్, తిరుపతి మాజీ ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డిని పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన విషయం విదితమే. తిరుపతిలో ఆదివారం 150 బైపాస్‌రోడ్డులోని సదరన్‌స్పైస్ హోటల్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ప్రమాణ స్వీకారం ఏర్పాట్లను అట్టహాసంగా చేస్తున్నారు. పార్టీ పునరుత్సాహం కోసం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వ్యూహం రచిస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకారానికి ఎంతో ఉత్సాహంగా, ఉత్తేజంగా జరిగేందుకు లక్ష మందిని పార్టీ నాయకులను, కార్యకర్తలను తరలించనున్నారు. లక్ష మందికి సరిపడా భోజన ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్ర కేంద్రం నుంచి మాజీ మంత్రులు బొత్సా సత్యనారాయణ, సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, గండికోట శ్రీకాంత్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజా ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కానున్న బహిరంగసభకు లక్ష మంది హాజరుకు పెద్దఎత్తున కార్యాచరణ ప్రణాళిక రచించి పార్టీ మండల శ్రేణులకు బాధ్యతలను అప్పగించారు. స్వయంగా జగన్మోహన్‌రెడ్డి రంగంలోకి దిగి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని, పార్టీ పునరుత్తేజానికి కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చంద్రగిరి మాజీ ఎంఎల్ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి సభా ఏర్పాట్లు, భోజన వసతి బాధ్యత అప్పగించారు. తిరుపతి ఎంపి గురుమూర్తికి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, మంత్రి ఆర్‌కె రోజాకు జనసమీకరణ బాధ్యత అప్పగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు హామీలు, అధికారంలోకి వచ్చిన తరువాత వాటి అమలుపై ప్రధానంగా బహిరంగసభలో ఫోకస్ చేయనున్నారు. అలాగే వైసిపి హయాంలో చేసిన సంక్షేమ పథకాల అమలు తీరు, కూటమి వైసిపిపై చేస్తున్న దాడులు, తిరుమల తిరుపతి దేవస్థానంలో జరుగుతున్న అవినీతి, అపోహలపై ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు 'క్లారిటీ' ఇవ్వనుంది. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో పార్టీ పునరుత్తేజానికి ఈ సభ జరిపేలా గంటసేపు క్యాడర్‌ను ఉద్దేశించి ప్రసంగించే అవకాశం ఉంది. ఈ మేరకు టెక్నికల్ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏదిఏమైనా ఉమ్మడి జిల్లాక్షుని ప్రమాణ స్వీకారానికి ఇంత హంగామా చేస్తుండటం, తిరుపతి నుంచే పార్టీ పునరుత్తేజానికి శ్రీకారం చుట్టారని తెలుస్తోంది.

స్నేహితుడ్ని బండరాయితో... హితుడే 'హంతకుడు'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ప్రాణ హితుడే యముడై స్నేహితుడ్ని బండరాయితో మోది హతమార్చిన విషాదకర ఘటన శుక్రవారం రాత్రి తొట్టంబేడు మండలం శివనాధపురం గ్రామంలో చోటు చేసుకుంది. తొట్టంబేడు ఎస్ఐ ఈశ్వరయ్య కథనం మేరకు.. శివనాధపురం గ్రామానికి చెందిన నాగరాజు(28), రాజేష్ లు ప్రాణ స్నేహితులు. ఇద్దరూ సెంట్రింగ్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ క్రమంలో నాగరాజు తాగుడుకు బానిస కావడంతో భార్యతో తరచూ గొడవలు జరిగేవి. శుక్రవారం రాత్రి కూడా తాగి వచ్చిన నాగరాజుతో భార్య యధావిధిగా గొడవపడింది. అయితే నాగరాజుతో పాటు ఇంటికి వచ్చిన మిత్రుడు రాజేష్ భార్యా భర్తల మధ్య గొడవను సర్దిపెట్టే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో రాజేష్ పట్ల నాగరాజు దురుసుగా ప్రవర్తించడంతో వివాదం ముదిరింది. ఈ క్రమంలో పక్కనే ఉన్న బండరాయితో నాగరాజు తలపై రాజేష్ బలంగా మోదడంతో అక్కడే కుప్పకూలి నెత్తుటి మడుగులో ప్రాణాలు విడిచాడు. నాగరాజు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. రాజేష్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టామనీ, త్వరలోనే పట్టుకుంటామని అన్నారు. కాగా నాగరాజు హత్య వివాహేతర సంబంధం వల్ల ఏమైనా జరిగిందా! అన్న కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

బాలికపై అత్యాచారం

యువకునిపై పోక్సో కేసు నమోదు



ప్రజాశక్తి - తిరుపతి సిటీ

నగరంలోని ఓ ప్రైవేటు లాడ్జిలో ఓ మైనర్ బాలికపై 22 సంవత్సరాల యువకుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూడడంతో పోలీసులు నిందితుని అదుపులోకి తీసుకొని పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల మేరకు... తిరుపతికి చెందిన ఓ మైనర్ బాలిక నగరంలోని ఓ విద్యాలయంలో 9వ తరగతి చదువుతోంది. వెస్ట్ గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామానికి చెందిన సతీష్ (22) చెన్నైలోని హోటల్లో పని చేస్తూ ఆన్లైన్ ద్వారా తిరుపతికి చెందిన మైనర్ బాలికతో పరిచయం పెంచుకున్నాడు. అక్టోబర్ 28వ తేదీ తిరుపతికి వచ్చిన యువకుడు ఓ ప్రైవేటు లాడ్జిలో ఉంటూ అక్కడికి మైనర్ బాలికను పిలిపించాడు. ఆ బాలికకు మాయ మాటలు చెప్పి బలవంతంగా అత్యాచారం చేశాడు. అనంతరం ఇంటికి వచ్చిన బాలిక అనారోగ్యంతో ఉండడంతో పాటు ప్రవర్తనలో తేడా ఉండడంతో బాలిక తల్లిదండ్రులు గట్టిగా ప్రశ్నించడంతో జరిగిన విషయాన్ని బాలిక తల్లిదండ్రులకు తెలియజేసింది. దీంతో బాలికను ఆసుపత్రుల్లో చేర్పించిన తల్లిదండ్రులు నవంబర్ ఒకటో తేదీ అలిపిరి పోలీసులకు తెలియజేశారు. దీనిపై విచారణ చేపట్టిన సిఐ రామకిషోర్ తన సిబ్బందితో కలిసి శనివారం ఉదయం నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. మైనర్ బాలికపై అత్యాచారం కావడంతో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని, రిమాండ్ కు తరలించారు. ఆన్‌లైన్‌లో పరిచయాలు పెంచుకుని లొంగదీసుకోడాన్ని ఐద్వా ఖండించింది.

ధర్మాన్ని పాటించడమే మతం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ప్రజాదృష్టి

కుల, మత, ప్రాంత, ధనిక, పేద, లింగ బేధాలు లేకుండా సమసమాజ స్థాపన కోసం ధర్మాన్ని పాటించడమే మతం. వేదాల సారాంశమూ అదే. మనుషులకు మానవత్వం అవసరం. మానవసేవే మాధవ సేవ అని పురాణాలు ఘోషిస్తున్నాయి. వాటిని ఆచరించడమే మనుషుల ధర్మం. ప్రస్తుత కాలంలో దీనికి భిన్నంగా సాగుతుందని ఇటీవల జరిగిన ఆధ్యాత్మిక సమ్మేళనంలో పీఠాధిపతులు, ఆశ్రమాల నిర్వాహకులు, ఆధ్యాత్మిక వేత్తలు, అభ్యుదయవాదులు ఉద్ఘాటించడం గమనార్హం.

లౌకికవాద భారతదేశంలో హిందు, క్రైస్తవ, ముస్లీం, సిక్కు, బౌద్ధ, జైన్లు, ఇలా రకరకాల మతాలకు చెందిన వ్యక్తులు జీవిస్తున్నారు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం ఎవ్వరికి నచ్చిన మతాలను వారు ఆచరించొచ్చు. ఎవ్వరికి నచ్చిన దేవుళ్లను వారు పూజించుకోవచ్చు. కానీ ఇటీవల కాలంలో దీనికి భిన్నంగా పరిణామాలు చోటు చేసుకున్నాయి. మతాల మాటున ప్రజల్లో విద్వేషాలు రగిల్చే పరిస్థితులు దాపురించాయి. అసలు ఏది నిజం, ఎవ్వరు చెప్పేది వాస్తవం అనే గందరగోళ పరిస్థితుల్లోకి ప్రజలను నెట్టేశారు. ఈ నేపథ్యంలో గత నెల 29వ తేదీన యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకర్ స్వాములు ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఆధ్యాత్మిక సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి పరిసరాల ప్రాంతాలే కాకుండా కర్నూలు, అనంతపురం, కడప, ప్రకాశం, కాకినాడ వంటి ప్రాంతాలతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ఆధ్యాత్మిక వేత్తలు హాజరయ్యారు. వారి ప్రసంగాలను ఒకసారి నెమరువేసుకుంటే అసలు మతం అంటే ఏమిటో అర్థమవుతుంది. మతాలు మాటను పెరుగుతున్న విద్వేషాలు దేనికో తేటతెల్లమవుతోంది. భక్తి అనేది ఆరాధన, అందులో దేవుడికి ఎలా దగ్గరవ్వాలని చూడాలి. మానసిక శక్తి కోసం దైవారాదన అవసరం. ప్రాచీన వేదాల్లో ఉన్నది, అందులోని సారాంశాలు సైతం శాంతిమార్గాన్నే చెబుతాయి. రామాయణం, మహాభారతం వంటి పెద్ద పెద్ద గ్రంథాల్లోనే మతం ప్రస్తావన లేదన్నది వాస్తవం. అందరు కలిసిమెలిసి బతికుదాం, కలిసి భోంచేద్దాం, కలిసి జ్ఞానాన్ని పెంచుకుందాం, పరస్పర ద్వేషాన్ని విడనాడుదాం అని వేదాలు ఉటంకిస్తాయని ఆధ్యాత్మిక వేత్తలు గుర్తు చేశారు. దేవుడు ముందు అందరూ సమానులే. మానవత్వంకు మించినది లేదన్నదే సనాతన ధర్మం ముఖ్యఉద్దేశం అని గుర్తురెగాల్సి ఉంది. దేవుళ్లను పూజించే మానవులు కంటికి కనిపించే ప్రకృతిదేవతను కలుషితం చేస్తున్నాం. అందుకే అనేక ఉపద్రవాలు ఉద్భవిస్తున్నాయి. చెట్లను నరకడం, కాలుష్యాన్ని పెంచడం నిత్యకృత్యమైంది. దీన్నిపై ప్రజల్లో అవగాహన పెంచాలి. ఎదుటి మతం మనకు శత్రువులు అనేలా ఎట్టి పరిస్థితుల్లోనూ పాలకులు వ్యవహరించకూడదు. దీనివల్ల ప్రజల్లో విద్వేషాలు పెచ్చరిల్లుతాయి. దురాచారాలను రూపుమాపి, మూఢనమ్మకాలను విడిచిపెట్టి, ప్రతి ఒక్కరిలో భక్తిభావాన్ని పెంపొందించడం అవసరమని, మతం అదే తెలియజేస్తుందని వెల్లడించారు. దేవుని వద్ద ధనిక, పేద, అగ్రకులాలు తేడాలు వద్దని, భక్తి పేరుతో వ్యాపారం చేయవద్దని ప్రభోదించారు. ఆధ్యాత్మిక సమ్మేళనం కొంత వాడిగా వేడిగా సాగినా అందరి ఆలోచన విధానం ఒకటే .. ప్రజల్లో విద్వేషాలను రెచ్చగొట్టడం సరైనది కాదు, భక్తిభావాన్ని పెంపొందించుకుని, ధర్మాన్ని ఆచరించాలన్నదే లక్ష్యం కావడం గమనార్హం.

టీటీడీ ఆస్తులను పందేరం చేయొద్దు : సిఐటియు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్తులను పందేరం చేయవద్దని టీటీడీ ఉద్యోగ కార్మిక సంఘాల గౌరవాధ్యక్షులు కందారపు మురళి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సంప్రదాయ బాలికల పాఠశాల ఏర్పాటు పేరిట కంచి మఠానికి అలిపిరి వద్ద ఐదు ఎకరాల స్థలాన్ని ఏడాదికి 1000 రూపాయల లీజుతో ఐదు ఎకరాలకు 5వేల చొప్పున 30 ఏళ్ల పాటు లీజుకు ప్రకటించడం సమంజసమైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో కేటాయింపులు చేయడానికి అవకాశం ఉన్నా అత్యంత కీలకమైన స్థానంలో ఉన్న టిటిడి స్థలాలను కంచి మఠానికి 5 ఎకరాలు కేటాయించటం సమంజసం కాదన్నారు. తక్షణం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించాలని కందారపు మురళి ఆ ప్రకటనలో కోరారు. గతంలో తిరుపతి ఎయిర్ పోర్ట్ వద్ద మెడికల్ కాలేజీ నిర్మిస్తామని ఎకరాల కొద్ది భూములను పొందిన కంచి మఠం వారు ఆ కార్యక్రమాన్ని అమలు చేయకపోవడంతో గతంలో రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆ కేటాయింపును రద్దు చేశారని గుర్తు చేశారు.

మంత్రికి ఘన స్వాగతం

రేణిగుంట : తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం శనివారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆం.ప్ర రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్‌కు ఆర్డీఓ శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, డి ఎస్పీ రేణిగుంట శ్రీనివాసులు, డిఎం సివిల్ సప్లైస్ సుమతి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజు, ఇంఛార్జి తాసిల్దార్ రేణిగుంట శ్యామ్ ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం వెలుపల కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హర్షధ్వానాలతో మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్థానిక చెన్నారెడ్డి కాలనీ మునిసిపల్ ప్రైమరీ స్కూల్ నందు దీపం -2 కార్యక్రమంలో పాల్గొని గ్యాస్ సిలిండర్లను లబ్దిదారులకు అందజేశారు. ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణం కానున్నారు.

'నజరానా'లతో...'ఖజానా'కు గండి..!

- ఆ తుడా అధికారి మాకొద్దంటూ లేఖ
- అప్రూవల్ పేరుతో ఫైళ్లు పెండింగ్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'జీతం కంటే గీతం' ఎక్కువ ఎలా అంటే ఆ అధికారిని చూసే తెలుసుకోవాలి.. తుడాలో అప్రూవల్ కావాలంటే 'నజరానా' ఇస్తేనే ఫైలు ముందుకు కదులుతుంది. లేదంటే ఏళ్ల తరబడినా సంతకం కాదు.. వ్యక్తిగత నజరానాలతో తుడా ఖజానాకు భారీగా గండి పడుతుందన్న విమర్శలను ప్రతిపక్షాలు కాదు, స్వయానా అధికార కూటమి బిల్డర్లే చేస్తుండటం గమనార్హం. ఆ తుడా చీఫ్ ప్లానింగ్ అధికారిని బదిలీ చేయకుంటే తుడాకు నష్టాల 'గండం' తప్పదని బహిరంగంగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌కు, మున్సిపల్ శాఖా మంత్రి నారాయణకు లేఖలు రాయడంతో తుడాలో పెద్దఎత్తున చర్చ నడుస్తోంది. సహజంగా అధికారుల అవినీతిపై ఆకాశరామన్న ఉత్తరాలు నడుస్తుంటాయి. అయితే తుడాలో మాత్రం కూటమి పార్టీకి చెందిన కొంతమంది బిల్డర్లు తుడాలో చీఫ్‌ప్లానింగ్ అధికారి దేవిక కుమారిని బదిలీ చేయాలంటూ బహిరంగంగా ముఖ్యమంత్రికి లేఖ రాశారు. ఆమె వల్ల తుడాఆదాయ వనరులకు గండిపడుతుందని, తుడా ఖజానా ఆదాయం తగ్గిపోవడమే గాకుండా, ఉద్యోగులకు జీతాలను ఇచ్చే పరిస్థితి లేదన్నది లేఖ సారాంశం.

తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవిక కుమారి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే తుడాలో చేరారు. గతంలోనూ ఆమె తుడాలో ప్లానింగ్ అధికారిగా పనిచేశారు. అయితే దేవిక కుమారి వ్యవహారశైలి పట్ల తుడాలో పనిచేసే ప్లానింగ్ ఉద్యోగులు, సిబ్బంది హడలిపోతున్నారు. ఆమె ఉద్యోగుల పట్ల మాట్లాడే వ్యవహారశైలి బాగోలేదని, నొప్పించేలా ఉంటుందన్న ఆరోపణలున్నాయి. తుడా పరిధిలో వచ్చే భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంలో చుక్కలు చూపిస్తున్నారని కొంతమంది బిల్డర్లు, రియల్ఎస్టేట్ వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుడా పరిధిలో వేయి స్క్వేర్ మీటర్లు పరిధి దాటితే తుడ అనుమతులు నిర్మాణాలు ఇవ్వాల్సి ఉంటుంది. నిర్మాణాల అనుమతులు కోసం పెట్టిన ఫైల్లు చీఫ్ ప్లానింగ్ అధికారి దేవికా కుమారి అనుమతులు ఇవ్వకుండా ఏదో ఒక కుంటి సాకు పేరుతో నెలలు తరబడి పెండింగ్లో పెడుతున్నారని, దీనివల్ల అపార్ట్మెంట్లో మూడంతస్తుల బిల్డింగ్ నిర్మాణం చేసుకున్న వాళ్లు త్రీవ ఇబ్బందులు పడుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సకాలంలో అనుమతులు ఇవ్వకపోవడం వల్ల తుడాకు రావలసిన ఆదాయము రాకపోవడంతో తుడా ఖజానా నిండడం లేదని ప్రచారం జరుగుతుంది. అలాగే తుడా పరిధిలో ఉన్న లేఅవుట్ల అనుమతుల్లో తనిఖీల పేరుతో అనుమతులు ఇవ్వకుండా నెలల తరబడి తన ఛాంబర్ వద్ద ఫైలు పెట్టుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆమె వల్ల తుడాకు నష్టం జరుగుతున్నా వైస్ చైర్మన్ మౌర్య ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తుడా విసిగా, అటు కమిషనర్ గా ఉండడం వల్ల పని భారం వల్ల తుడా పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తుడా పరిధిలో చంద్రగిరి, శ్రీకాళహస్తి, నగరి నియోజకవర్గాలతో పాటు, సత్యవేడులోని ఎస్ఇజడ్, సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గాలు ఉన్నాయి. గతంలో మున్సిపల్ కార్పొరేషన్‌లోనూ డిసిపిగా పనిచేశారు. అప్పట్లోనూ ఇవే విమర్శలు ఆమెపై ఉన్నాయి. అప్పటి కమిషనర్ హరిత దేవకకుమారి తమకు వద్దంటూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. బదిలీపై వేరే జిల్లాకు వెళ్లిన ఆమె, మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బదిలీపై వచ్చారు. తుడా పరిధిలో అపార్టుమెంట్ నిర్మాణాల లేఔట్లు రోజుకు 20పైనే వస్తూ ఉంటాయి. అయితే ఆమె నజరానాలతో, తుడా ఖజానా నిండటం లేదన్నది బిల్డర్ల ఆరోపణలు. ఈ నేపథ్యంలోనే లేఖ సిఎం దృష్టికి వెళ్లింది. మరి అధినేతలు ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

అభివృద్ధి పనులకు శ్రీకారం

- రోడ్ల గుంతల పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

రోడ్డు మరమ్మతులు ప్రారంభించిన ఎమ్మెల్యే సునీల్‌కుమార్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పరిధిలోని సుమారు 60 కిలోమీటర్ల మేర రహదారుల్లో గుంతలను పూడ్చేందుకు ఐదు కోట్ల 28 లక్షల రూపాయలు నిధులు 18 పనుల ద్వారా ఖర్చు చేస్తున్నామని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు. గూడూరు గ్రేడ్ వన్ మున్సిపాల్టీ పరిధిలోని చెన్నూరు గ్రామం నుండి మండల పరిధిలోని తిప్పవరప్పాడు గ్రామం వరకు ఉన్న రహదారిలో గుంతలను పూడ్చే పనులను గూడూరు ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. మిషన్ పాట్ హోల్ ఫ్రీ ఏపీలో భాగంగా 65 లక్షల రూపాయల నిధులతో గూడూరు- రాజంపేట రహదారి మార్గంలో సుమారు ఆరు కిలోమీటర్ల రహదారిలో గుంతలను పూడ్చే పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాల వైసీపీ హయాంలో ఆర్అండ్‌బి శాఖ ఒక రూపాయి కూడా ఖర్చు చేసిన పాపాన పోలేదని విమర్శించారు. తన నియోజకవర్గ పరిధిలో సుమారు 19 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు ప్రారంభ మయ్యాయని తెలిపారు. కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలను పాటించి పదికాలాల పాటు ప్రజలకు ఉపయోగపడేలా పనులు చేయాలని, అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరరాజు, అల్లూరు కరుణాకర్ రెడ్డి, ఎస్ఎస్ రెడ్డి, శ్రావణి రెడ్డి పాల్గొన్నారు.

ప్రొఫైల్ యాప్‌పై అవగాహన ఉండాలి

-మెప్మా పీడీ రాధమ్మ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : స్వయం సహాయక ప్రొఫైల్ యాప్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని మెప్మా పీడీ రాధమ్మ పేర్కొన్నారు.గూడూరు మునిసిపాలిటీ నందు మెప్మా సీవో, డీఈవో ఆర్పీలకు ఎస్. హెచ్. జి ప్రొఫైలింగ్ యాప్ పై శిక్షణా కార్యక్రమాన్ని పీడీ రాధమ్మ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా మెప్మా సైట్ నందు సభ్యులు, బ్యాంకులు మారినా ఏ ఇతర మార్పులు జరిగి వున్నా సైట్ లో ఎలాంటి మార్పులు చేసేందుకు అవకాశం ఉండేది కాదన్నారు. నూతనంగా రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం మెప్మా సైట్లో మార్పుల చేర్పు చేసే దృఢ సంకల్పంతో ఎస్‌హెచ్‌జి ప్రొఫైలింగ్ యాప్ ను ప్రవేశ పెట్టిందని ఆర్పీలందరూ సభ్యులకు ఆన్‌లైనులో వున్న ప్రతి గ్రూప్ డేటాను యాప్‌వను మొత్తం డేటాను సరిచూసుకొని కరెక్ట్ డేటానే అప్ లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు సీఎంఎం పెంచలయ్య, టీఈఐ బిల్ గోపి, కృష్ణవేణి, టీఈఎమ్ హెచ్ ప్రమీల, టీఈఎమ్ఎస్ భాస్కర్, సీవో వందన, డిఈవో వసంత, టిఎల్ఎఫ్ ఓబీలు, డీఈవో, ఆర్పీలు పాల్గొన్నారు.

కాకి కృష్ణయ్య బాధితులు ఎందరో ఉన్నారు: రవికుమార్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రేణిగుంట మండలం జి పాలెంలో ఉంటున్న ఆర్‌టిసి ఉద్యోగి కాకి కృష్ణయ్య దళితులను, అగ్రవర్ణాలను మోసం చేస్తూ తన సొంత సామాజిక వర్గానికి కాకుండా సొంత లాభం చూసుకుంటూ ఎంతో మందిని మోసం చేశారని రేణిగుంట మండలం అత్తూరు గ్రామానికి చెందిన అత్తూరు రవికుమార్ ఆరోపించారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొంత సామాజిక వర్గానికి చెందిన వారిని లక్ష్యంగా చేసుకొని ఎన్నో మోసాలు చేసి చిన్న స్థాయి ఉద్యోగిగా ఉన్న కాకి కృష్ణయ్య అలియాస్ స్టార్ కృష్ణ నేడు కోట్ల రూపాయలు వెనకేశారన్నారు. తన సొంత వదిన రోడ్డు ప్రమాదంలో చనిపోతే దాన్ని తనకు అనుకూలంగా మార్చుకుని ఆ స్థలాలకి కేసును నీరు గార్చారని ఆరోపించారు. కాకి కృష్ణయ్య బాధితులు త్వరలో అనేకమంది బయటకు వచ్చి అన్యాయాన్ని బహిర్గతం చేస్తారన్నారు. ఈ సమావేశంలో వెంకటరమణ, బాబు, గోవర్ధన్ పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్ కౌన్సిల్ వైస్ చైర్‌పర్సన్‌గా ఉషారాణి

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: స్థానిక భాకరాపేటకు చెందిన రచయిత్రి ధనాశి ఉషారాణికి భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ భారతీయ మానవ అధికార పరిషత్‌లో జాతీయ వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా నియమిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి విలేకర్లకు తెలిపారు. నూతన ప్రక్రియల రూపకర్త, కథా రచయిత్రి ఉషారాణి గతంలో స్టేట్ వైస్ చైర్‌పర్సన్‌గా మహిళా వింగ్ లో ఉండి స్త్రీ మహిళా అభివృద్ధి కార్యక్రమాలు, క్యాంప్స్, వర్క్ షాపులు చైతన్య కార్యక్రమాలను నిర్వహించారు. అమెను భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ భారతీయ మానవ అధికార పరిషత్ ప్రెసిడెంట్ యస్‌కర్య, వైస్ చైర్మన్‌తో అబ్దుల్ రహీద సర్కార, జాతీయ ప్రోమోటర్ అబ్బాస్ మొహిది మహిళా జాతీయ మహిళ ప్రెసిడెంట్ వింగ్ వర్మ అభినందించారు. మెరుగైన సమాజ స్థాపనకు కృషి చేస్తానని ధనాశి ఉషారాణి తెలిపారు.

సేంద్రియ ఎరువులతో సత్ఫలితాలు..

ప్రజాశక్తి - గూడూరు: రబీ వరి సాగులో సేంద్రియ ఎరువులు అధికంగా వాడడం వల్ల మంచి దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాఖ జిల్లా ట్రైనింగ్ కో ఆర్డినేటర్ భాస్కర్రయ్య తెలిపా రు. గూడూరు డివిజన్ పరిధిలో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సిబ్బంది శిక్షణలో ఆయన మాట్లా డారు. పొలాలకి పశువుల ఎరువు, పచ్చిరొట్ట అధికంగా వాడడం వలన నేల గుల్లబారి , వేర్లు బాగా వచ్చిందని అధికంగా పిలకలు వచ్చి మంచి దిగుబడులు వస్తాయని తెలిపారు. విస్తరణ సిబ్బంది ఎప్పటికప్పుడు పొలాలను సందర్శించి రైతులకు సూచనలు అందించాలని కోరారు. పొలంలో ఎరువుల యాజమాన్యం గురించి వ్యవసాయ అధికారి వేణుగోపాల రావు వివరించారు. గూడూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన వక్ష ఆయుర్వేద రైతు రాధాకృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఈ పద్ధతిలో తాను సాగు చేస్తున్న మామిడి , వరి , పసుపు , మిర్చి సాగు పద్ధతులు , మార్కెటింగ్ విధానం గురించి వివరించారు.



మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ జిల్లా ట్రైనింగ్ కోఆర్డినేటర్ భాస్కర్రయ్య

స్విమ్స్‌లో నిర్మాణాలు వేగవంతం చేయాలి : ఈవో

ప్రజాశక్తి - తిరుపతి సిటి: స్విమ్స్ ఆసుపత్రిలో నిర్మాణంలో ఉన్న శ్రీ బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ, సెంట్రల్ డ్రగ్ స్టోర్, ఇతర భవనాలను వేగవంతంగా పూర్తి చేసి రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజినీరింగ్ అధికారులను టీటీడీ ఈవో జె శ్యామలరావు ఆదేశించారు. స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కుమార్ తో కలిసి శనివారం సాయంత్రం స్విమ్స్‌లోని వివిధ విభాగాలలో రోగులకు అందుతున్న వైద్య సౌకర్యాలపై ఈవో సమీక్షించారు. ఇందులో ప్రధానమైన విభాగాలతో పాటు, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, న్యూరాలజీ తదితర విభాగాధిపతులతో వారి వారి విభాగాలలో జరుగుతున్న చికిత్సలు, మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు, రోగుల సంఖ్య పెంచేందుకు తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. అనంతరం జనరల్ వార్డ్, పద్మావతి ఆసుపత్రిలోని మూడవ అంతస్తులోని ఆపరేషన్ థియేటర్లు పరిశీలించి పలు సూచనలు చేశారు. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్యసాయం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, ఎస్ఈ మనోహరం, ఈఈలు ప్రసాద్, మల్లికార్జున్, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, ఆర్ఎంఓ డాక్టర్ కోటిరెడ్డి, నర్సింగ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రభావతి పాల్గొన్నారు.



స్విమ్స్ ఆస్పత్రిలో నిర్మాణాలను పరిశీలిస్తున్న టిటిడి ఈవో జె శ్యామలరావు

గుంతల రహిత రహదారుల ఏర్పాటు

ప్రజాశక్తి -రామచంద్రాపురం (పాకాల): గ్రామీణ ప్రాంతాల రహదారులను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని అన్నారు. పాకాల మండలం ఇ-పాలగుట్ట పల్లి పంచాయతీ, శేషాపురం నుంచి గుంతల రహిత రహదారులను భూమిపూజ చేసి కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి నాని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధికి సూచికలుగా గుంతల రహిత రహదారులను ఏర్పాటు చేస్తామన్నారు. శేషాపురంలో కలెక్టర్‌కు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికారు. సిక్కోలు- - కల్లూరు ఘాట్ రోడ్డు నుండి శేషాపురం వరకు గుంతల రహిత రహదారుల పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 6 కిలో మీటర్లకు 4.50 లక్షల రూపాయలతో మరమ్మతులను చేపట్టనున్నట్లు తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో మొదట ఫేస్ లో 11 గుంతల రహిత రహదారి పనులకు 87.63 కిలో మీటర్లుకు 89.40 లక్షల రూపాయలతో మరమ్మతులు చేపట్టనున్నట్లు వారు వివరించారు. పాకాల మండలంలో ఏనుగుల బెడద ఎక్కువగా ఉందని కలెక్టర్‌కి తెలిపారు. ఏనుగుల దాడిలో నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందేలా చూడాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు. తగిన నష్ట పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్ బి అధికారులు, జెడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి, మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులను ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

చెరువులో కృష్ణపట్నం పోర్టు వ్యర్థాలు

నిలిపివేయాలని సిపిఎం కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి - చిల్లకూరు: గూడూర్ డివిజన్ చిలుకూరు మండలంలో గడివేడు కమ్మవారిపాలెం, తిమ్మన్న గారి పాలెం, గుత్తు వారి పాలెం చెరువులు కాలుష్యంగా మారాయని సిపిఎం నాయకులు పి శ్రీనివాసులు కోరారు. స్థానిక కడివేడు చెరువు ప్రాంతంలో వెళ్లి అక్కడి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అపెక్స్ కంపెనీ నుంచి వచ్చిన రబ్బర్ వేస్ట్‌లతో మొదలుపెట్టి ఇప్పుడు పోర్టు వ్యర్థాలను లారీలలో తీసుకువచ్చి తడివేడు చెరువులో కలుపుతున్న విషయం అధికారులకు తెలిసినా స్పందించక పోవడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ చెరువు నీళ్లు తాగిన పశువులు చనిపోవడం, పశువులు గర్భం దాల్చకుండా పోవడం, చెరువుల్లో చేపలు మృత్యువాత పడుతున్నాయన్నారు. ప్రజలు అనా రోగ్యానికి గురవుతున్నారన్నారు. అధికారులు వెంటనే స్పందించి వ్యర్థాలు తొలగించాలని కోరారు.కరపత్రాలు పంచిపెట్టారు.

కృష్ణపట్నం పోర్టు వ్యర్థాలు కలుస్తున్న కడివేడు చెరువు

4న సబ్ కలెక్టరేట్ వద్ద ధర్నా

వ్యర్థాలు తొలగించి కడివేడు , కమ్మవారిపాలెం, తిమ్మన్నగారి పాలెం, గుత్తు వారి పాలెం ప్రజలను కాలుష్యం నుండి కాపాడాలని కోరుతూ ఈ నెల నాలుగు తేదీ ఉదయం 10 గంటలకు గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ముత్యాలయ్య పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ పలికితే ఒట్టు..!

వినియోగదారుల అవస్థలు వర్ణనాతీతం

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: గత కొన్ని రోజులుగా బిఎస్ఎన్ఎల్ సెల్ వన్ సేవలు స్తంభించాయి. ఈ కారణంగా వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్నారు. కొందరు విసిగి పోవడంతో ప్రత్యామ్నాయ సేవలపై దృష్టి పెట్టారు. సిగ్నల్స్ పూర్తిగా లేక పోవడంతో సెల్‌ఫోన్‌లు అలంకార ప్రాయంగా మారిపోయింది. ఫిర్యాదు చేయాలన్నా సంబంధిత కార్యాలయంలో దిక్కు లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు కంపెనీలతో పోటీ ఉన్న తరుణంలో సెల్ వన్ సేవలు అప్పుడప్పుడూ ఇలా మూగనోము పట్టడం తీవ్ర ఇబ్బందిగా మారి పోయిందని వినియోగదారులు చెబుతున్నారు. గత నెలలో కూడా ఏకంగా రెండు రోజులు పాటు సెల్ వన్ సేవలు ఇబ్బందిగా మారాయని తెలిపారు. తాజాగా రెండు రోజులు ఇదే పరిస్థితి ఏర్పడడంతో వినియోగదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు తక్షణం దృష్టి పెట్టి బిఎస్ఎన్ఎల్ సేవ లు మెరుగుపరిచి ఇబ్బంది లేకుండా చూడాలని, ఇంటర్‌నెట్‌లో నెలకొన్న తాత్కాలిక సమస్యలపై సైతం దృష్టి సారించి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని వినియోగ దారులు కోరుకుంటున్నారు.

హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర జనరల్ సెక్రటరీగా రవి

ప్రజాశక్తి- యర్రావారిపాలెం: ఎస్‌సి, ఎస్‌టి హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా సుండుపల్లి రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు రాజారావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎల్లమంద పంచాయతీ గుట్టకిందపల్లి హరిజనవాడకి చెందిన సుండుపల్లి రవి గత కొన్ని సంవత్సరాలుగా మండలంలోని ఎస్‌సి, ఎస్‌టి సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నేపథ్యంలో గుర్తించి రాష్ట్ర జనరల్ సెక్రటరీగా అవకాశం వచ్చిందని రవి తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలన్నీ ఎస్‌సి, ఎస్‌టిలకు అందే విధంగా మరింత కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు రాజారావుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని రవి పేర్కొన్నారు.

కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట

ఏపీ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్, మాజీ ఎంపిపి గంజి మాధవయ్య

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి పాటుపడేది ఒక్క టిడిపియేనని ఏపీ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్, పుత్తూరు మాజీ ఎంపిపి గంజి మాధవయ్య పేర్కొన్నారు. పుత్తూరు రూరల్ మండలం పరమేశ్వం మంగళం గ్రామ పంచాయతీ కైలాసపురంలో టిడిపి సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొన్నారు. వంద రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే రూ.ఐదు లక్షల ప్రమాద బీమా, కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్య, ఉపాధి సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. వాట్సప్, టెలిగ్రామ్, టిడిపి వెబ్‌సైట్‌ల ద్వారా పార్టీ సభ్యత్వం తీసుకో వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పుత్తూరు రూరల్ ప్రధాన కార్యదర్శి ఎ బాలాజీ, తడుకు సర్పంచ్ పి వెంకటేష్, మాజీ సర్పంచ్ ఎం జయశేఖర్, టీడీపీ నాయకులు శ్రీకాంత్, క్రిష్ణకుమార్, మునిరత్నం పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న గంజి మాధవయ్య

క్రైం న్యూస్

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి

ప్రజాశక్తి- వరదయ్యపాలెం: రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వరదయ్యపాలెం పంచాయతీ గోవర్ధనపురం గ్రామానికి చెందిన కల్లూరి సుదేవ్ (22), అతని స్నేహితులు మూడు రోజుల క్రితం నాయుడుపేటకి వెళ్లి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో సుదేవ్‌కి తీవ్ర గాయలయ్యాయి. దీంతో తిరుపతి స్విమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందాడని తల్లిదండ్రులు తెలిపారు. బస్టాండులో హమాలీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్న మృతుడి తండ్రి భాస్కర్ గాయపడి హాస్పిటల్‌లో చావు బతుకుల మధ్య పోరాడుతున్న కొడుకును బతికించుకోవడానికి చికిత్స నిమిత్తం రూ.5 లక్షల వరకు ఖర్చు చేసినా చేతికి అంది వచ్చిన కొడుకు దక్కక పోవడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులను చూసి పలువురిని కలిచివేసింది. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కూలి నాలి చేసుకునే మృతుడి కుటుంబాన్ని కూటమి ప్రభుత్వ పెద్దలు చొరవ తీసుకుని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

క్రీడా సౌకర్యాల కల్పనపై దృష్టి: శాప్

ప్రజాశక్తి - క్యాంపస్ : క్రీడా సదుపాయాల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడుని శనివారం తిరుపతిలోని శాప్ క్యాంపు కార్యాలయంలో పలువురు క్రీడాకారులు కలిశారు. క్రీడాకారులందరికీ శాప్ నుంచి పూర్తి స్థాయిలో సహకరిస్తామని ఆయన భరోసానిచ్చారు.

బాడీ బిల్డింగ్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: అంతర్ జిల్లాల బాడీ బిల్డింగ్ పోటీల పోస్టర్ను గోల్డ్ ఇన్ ఇండియా బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్, నేషనల్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ ప్యాట్రన్ ఏ ఈశ్వర ప్రకాష్ ఆవిష్కరించారు. స్థానిక జోష్ ప్రాపర్టీస్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ బాడీ బిల్డింగ్ మెన్ ఫిజిక్‌తో కూడా విమెన్ ఫిజిక్, మెన్ మోడలింగ్, విమెన్ మోడలింగ్ ఈవెంట్లను ఈ సంవత్సరం జతపరచడం సంతోషకరమని అన్నారు. గోల్డెన్ ఇండియా ఫెడరేషన్ డైరెక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ తిరుపతి, చిత్తూరు, కడప, అన్నమయ్య జిల్లాల పోటీలను తిరుపతిలో డిశంబర్ 1వ తేదీ నిర్వహిస్తామన్నారు. వీటిలో గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతితో పాటు మెడల్స్ బహూకరిస్తామన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు 9505873777, 7013274433 ఫోన్ నెంబర్లు సంప్రదించాలని కోరారు.

ప్రమాదాల నివారణకు రోడ్డు పరిశీలన

ప్రజాశక్తి -రామ చంద్రాపురం (చంద్రగిరి): చంద్రగిరి మండలం, తొండవాడ గ్రామ పంచా యతీ, ముక్కోటి అగస్త్రేశ్వర స్వామి ఆల యం సమీ పంలోని సిసి రోడ్డు నుంచి బైపాస్ రోడ్డుకు వెళ్లే రహదారిలో ఎక్కువగా ప్రమా దాలు జరుగు తుంటాయి. ఈ నేపథ్యంలో చంద్రగిరి డిఎస్‌పి బి ప్రసాద్, చంద్ర గిరి సీఐ పీ సుబ్బారెడ్డి, ఎంఆర్‌పల్లి సీఐ చిన్న గోవింద్ లు తమ పోలీస్ సిబ్బందితో కలిసి ఆ రహదారిని శనివారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టవలసిన పలు అంశా లపై చర్చిం చారు. వేగ నియంత్రణ సూచిక బోర్డులను ఏర్పాటు చేయ నున్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి : వర్సిటీ డీన్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంలో పశు వైద్య కోర్సు చదివే విద్యా ర్థులు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణించాలని వర్సిటీ డీన్ డాక్టర్ కె. వీ ం (బ వ ా్మ య ం య పేర్కొన్నారు. శ్రీ వేంకటే శ్వర పశువైద్య విశ్వవిద్యా లయంలో ఉత్కృష్ట పేరుతో ఘనంగా శనివా రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఆయన మాట్లా డారు.

IN THE HON'BLE HIGH OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT TIRUPATI
O.S.No. 43 / 2024
Smt.Puligoru Yasodamma ...Plaintiff
V/s
S.Malini & 7 others ...Defendants
Suit Summons to the Defendants No.6 & 7
D6) Smt.N.Chandra W/o N.Anand Reddy, 55 years, Occ: House wife, R/o 19-12-22, Bairagipatteda, Tirupati - 500 501
D7) Smt.P.Malleswari W/o Vijayasekhar, aged 46 years, Occ: House wife, R/o 18-4-111/14, Railway Colony, 2nd Cross Road, Tirupati-500 501
Please take notice that Smt.Puligoru Yasodamma has filed O.S.No.43 of 2024 against S.Malini & others for partition of the suit schedule properties and also to declare decree in O.S.No.17 of 2005 on the file of the Hon'ble V Addl District Judge, Tirupati dated: 13.10 and also to declare that sale deeds obtained by you from defendant No.4 vide Doc.No.4845 of 2020 Doc.No.4844 of 2020 dated: 02.11.2020 are null and void. Inspite of summons sent to you to the correct address. You are evading the process. Hence take notice that the suit is posted to 20.11.2024 for your appearance and written statement. You are therefore informed to appear before the above Hon'ble Court on 20.11.2024 either in person or through counsel and file your written statements, failing which the matter will be decided ex-parte.
//BY ORDER OF THE COURT//
G.BHASKARA REDDY, Advocate
Aaradhya Kuteer, Parvathapur, H.No.5-67/10, Sai Mahadev Nagar Medipally, Hyderabad-500 098 Cell Ph.No.9848126553
&
O.RAJAMANIKYAM, Advocate
H.No.9-43, Andhra Bank Colony, Avilala, Tirupati-500075

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE::TIRUPATI
O.S.NO. 245/2018
P.Suresh Reddy ...Plaintiff
Vs
N.Vijaykumar (Died) and Others ...Defendants
SUMMONS TO THE DEFENDANTS NO.3
N.Balaji, S/o. Late N. vijay Kumar, Carpenter, D.No.5-39, Kaluvagadda Veedi, Tiruchanur, Tirupati Rural.
The plaintiff filed the above suit against you and others and case is posted to 08.11.2024 for your appearance, you shall appear on 08.11.2024 at 10:30am in person or thorugh advocate, if you failed appear on that day the case will be decided in your absence.
K.SUBRAMANYAM RAJU
B.K. RAMESH,
Advocates, Tirupati

రోడ్డు సమస్య పరిష్కారం

- ఆక్రమిత డొంకకు గ్రావెల్ రోడ్డు ఏర్పాటు
- ఎమ్మెల్యేకు రైతుల కృతజ్ఞతలు

ప్రజాశక్తి -కోట : గత ఎన్నో సంవత్సరాల నుండి డొంకను పలువురు ఆక్రమించు కోవడంతో రైతులు రాకపోకలకు రహదారి లేక ఇబ్బందులకు గురయ్యేవారు. చెందోడు పంచాయతీ పరిధిలో నెల్లూరు పల్లి కొత్తపాలెం రోడ్డుకు వెళ్లే సమీపంలో కోట నుండి చంద్రశేఖరపురం గ్రామ పొలాలకు వెళ్లే డొంకను ఆక్రమంచుకున్నారని చల్లా వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన ఆయన స్థానిక తహశీల్దారు కటారి జె జేరావుకు విషయాన్ని తెలిపి వెంటనే సర్వే చేయించి పరిష్కరించాలని ఆయనకు తెలిపారు. తహశీల్దారు జెజే రావు, మండల సర్వేయర్ గోపిరెడ్డి, గ్రామ సర్వేయర్ మహేష్ కలిసి సంఘటన స్థలానికి చేరుకుని సర్వే చేసి డొంకను ఏర్పాటు చేశారు. దీంతో ఆయా రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొంతమేర వరకు గ్రావెల్ రోడ్డు వేశారు. ఇప్పుడు రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోయాయని స్థానిక రైతులు పేర్కొన్నారు.

డొంకకు దారిలేక ఇబ్బందులు పడ్డాం..

డొంక ఆక్రమణ కారణంగా దారిలేక ఎన్నో ఏళ్లుగా ఇబ్బం దులు పడ్డాం..దారి ఏర్పడిన తర్వాత సమస్య పరిష్కా రమైంది.

-చల్లా వెంకటేశ్వర్లు, రైతు.

సమస్యను ఎమ్మెల్యేదృష్టికి తీసుకెళ్లాం..

డొంక దారి సమస్యను స్థానిక టిడిపి సీనియర్ నాయకులు బందిల రఘురామ్‌కు తెలిపాం.. ఆయన సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను వెంటనే పరిష్కరించారు.

- మేకల శ్రీనివాసులు, టిడిపి నాయకులు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం అని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఏర్పేడు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శనివారం ప్రజా దర్బార్ ఏర్పాటు చేసి ప్రజల నుంచి వినతులు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపి వాటిని త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల వద్దకే వచ్చి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని ఆయన సూచించారు. రేణిగుంట నుండి పాపానాయుడు పేటకు వెళ్లే రహదారి రద్దీగా ఉండడంతో గుడిమల్లం ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పాపానాయుడుపేట టిడిపి నేతలు డబుల్ రోడ్డు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని కోరారు. ఆర్ అండ్‌బి అధికారులతో మాట్లాడి వెంటనే రోడ్ పనులు ప్రారంభించాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. మండలంలోని అంజిమేడు పంచాయతీ పోతు మానుగుంట యానాది సెంటర్‌లో నివసిస్తున్న ముస్లిం సోదరులకు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు శ్మశానానికి స్థలాన్ని మంజూరు చేసి భూమికి సంబంధించిన పత్రాన్ని ఎమ్మెల్యేకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సౌభాగ్యమ్మ, ఎమ్మార్వో భార్గవి, జడ్పిటిసిలు, మండల నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది, సెక్రటరీస్, సచివాలయం సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

తెలుగు గంగ వర్క్‌ఇన్‌స్పెక్టర్ ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని కనమనంబేడు పంచాయతీకి చెందిన ఉచ్చూరు దేవకుమార్ తెలుగు గంగ వర్క్‌ఇన్‌స్పెక్టర్‌గా శనివారం ఉద్యోగ విరమణ పొందారు. ఆయన1990వ సంవత్సరం ఆగస్టు 30వ తేదీ తెలుగు గంగ కార్యాలయంలో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు పొంది ఆయన సత్యవేడు నియోజకవర్గం బుచ్చినాయుడు కండ్రిగ మండల ప్రజలకు అత్యంత సన్నిహితంగా ఉంటూ వారికి, ప్రభుత్వానికి అనేక సేవలందించారు. ఆయన ఈ ఏడాది అక్టోబర్ 31వ తేదీ ఉద్యోగ విరమణ పొందడం చాలా బాధాకరంగా వుందని డివిజనల్ ఇంజనీర్ పెంచలయ్య పేర్కొన్నారు. ఆయన 34 సంవత్సరాలు ప్రభుత్వానికి, మండలానికి ఎంతో సేవ చేశారని ప్రశంసించారు. ఆయన స్థానికుడు కావడం విశేషమన్నారు. అనంతరం ఆయనను, ఆయన సతీమణికి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. రిటైర్డ్ ఈఈ ప్రసాద్ రావు మాట్లాడుతూ తను ఈ కార్యాలయంలో పనిచేసేటప్పుడు దేవకుమార్ ఒక ప్రభుత్వ ఉద్యోగిగా కాకుండా తమ సిబ్బంది తో మంచి స్నేహితు డుగా, సన్నిహితుడుగా కలిసి మెలిసి పనిచేయడం ఆయన గొప్పత నానికి నిదర్శనం అన్నారు. అనంతరం భార్యా భర్తలను ఘనంగా సన్మానించి పట్టువస్త్రాలతో సత్క రించారు. రిటైర్డ్ డిఈ రాఘవు లు, తోటి సిబ్బంది, బంధు మిత్రు లు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్లు కాసిం మునిరాజా, భాస్కర్, చంద్రశేఖర్ , గాయత్రి, వైశాలీలు తన తోటి సిబ్బంది శ్రీను, జనార్ధన్, దశరథయ్య, త్యాగరాజు పున్నయ్య సన్మానించారు.



రిటైర్డు ఉద్యోగి దేవకుమార్ దంపతులను సన్మానిస్తున్న ఉద్యోగులు

IN THE COURT OF THE 1st ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION): TIRUPATI
I.A.No: 300 / 2022 in
O.S.No: 1050 / 2019
B.Venkata Muni (Died) and another ...Petitioners
Vs.
G.Vasantha Kumari and others ...Respondents
Notice to Respondents 1 to 3:
R1) G.Vasantha Kumari W/o G.Ramachandraiah,
R2) G.Kiran Kumar, S/o G.Ramachandraiah
R3) G.Kalyan Chakravathy S/o G.Ramachandraiah
1 to 3 are r/at D.No.1-4-364, Kummara thopu Street, Tirupati.
Please take notice that the above petition filed under Section 5 of Limitation act stands posted to 11/11/2024 for your appearance and if you fails to appear on the said date at 10-30 am., the matter will be decided ex-parte.
M.NAGARAJU
Advocate, Tirupati.

IN THE COURT OF THE 1st ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION): TIRUPATI
I.A.No: 301 / 2022 in
O.S.No: 1050 / 2019
B.Venkata Muni (Died) and another ...Petitioners
Vs.
G.Vasantha Kumari and others ...Respondents
Notice to Respondents 1 to 3:
R1) G.Vasantha Kumari W/o G.Ramachandraiah,
R2) G.Kiran Kumar, S/o G.Ramachandraiah
R3) G.Kalyan Chakravathy S/o G.Ramachandraiah
1 to 3 are r/at D.No.1-4-364, Kummara thopu Street, Tirupati.
Please take notice that the above petition filed under Section 5 of Limitation act stands posted to 11/11/2024 for your appearance and if you fails to appear on the said date at 10-30 am., the matter will be decided ex-parte.
M.NAGARAJU
Advocate, Tirupati.

IN THE COURT OF THE 1st ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION): TIRUPATI
I.A.No: 302 / 2022 in
O.S.No: 1050 / 2019
B.Venkata Muni (Died) and another ...Petitioners
Vs.
G.Vasantha Kumari and others ...Respondents
Notice to Respondents 1 to 3:
R1) G.Vasantha Kumari W/o G.Ramachandraiah,
R2) G.Kiran Kumar, S/o G.Ramachandraiah
R3) G.Kalyan Chakravathy S/o G.Ramachandraiah
1 to 3 are r/at D.No.1-4-364, Kummara thopu Street, Tirupati.
Please take notice that the above petition filed under Section 5 of Limitation act stands posted to 11/11/2024 for your appearance and if you fails to appear on the said date at 10-30 am., the matter will be decided ex-parte.
M.NAGARAJU
Advocate, Tirupati.

IN THE COURT OF THE 3rd ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) : TIRUPATI
O.S.No: 1004 / 2023
K.Sudha Rani ...Plaintiff
Vs.
G.kavitha Kumari and others ...Defendants
Notice to Defendant No: 4:
D4) M.Jayarami Reddy, S/o M.Thimma Reddy, Hindu, aged about 90 years, residing at D.No.13-6-600/44/158/4, Peddakapu Layout, Tirupati.
Please take notice that the above suit is filed for declaration and consequential relief of permanent injunction and it stands posted to 15/11/2024 for your appearance and if you fails to appear on the said date at 10-30 am., in the above court, the matter will be decided ex-parte.
M.NAGARAJU
Advocate, Tirupati.

IN THE COURT OF THE 3rd ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) : TIRUPATI
I.A.No: 242 / 2023 in
O.S.No: 1004 / 2023
K.Sudha Rani ...Petitioner
Vs.
G.kavitha Kumari and others ...Respondents
Notice to Respondent No: 4:
D4) M.Jayarami Reddy, S/o M.Thimma Reddy, Hindu, aged about 90 years, residing at D.No.13-6-600/44/158/4, Peddakapu Layout, Tirupati.
Please take notice that the above petition if filed seeking temporary injunction and it stands posted to 15/11/2024 for your appearance and if you fails to appear on the said date at 10-30 am., in the above court, the matter will be decided ex-parte.
M.NAGARAJU
Advocate, Tirupati.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE : TIRUPATI
O.S.NO: 33 / 2016
R.Dawood Basha ...Plaintiff
Vs.
S.Ramaja Bee and others ...Defendants
Notice to Defendants 2 and 3:
D2) D.Muntaj, W/o D.Mothi Babu, D.No.13-1-166A, Peddakapu Street, Tirupati.
D3) K.N.Babu Lal, S/o S.Meera Sahab, D.No: 14-32-S5-293, Peddakapu Lay Out, Tirupati, Tirupati District.
Please take notice that the plaintiff filed the above suit for specific performance and the above suit stands posted to 28/11/2024 for your appearance and if you fails to appear on the said date at 10-30 am., the matter will be decided in ex-parte.
M.NAGARAJU
Advocate, Tirupati.

అర్హులైన ప్రతి మహిళకూ ఉచిత గ్యాస్ సిలిండర్

మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : అర్హులైన ప్రతి మహిళకూ ఉచిత గ్యాస్ సిలిండర్ అందిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. చెన్నారెడ్డి కాలనీలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం సాయంత్రం దీపం 2.0 ఉచిత గ్యాస్ సిలిండర్‌ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పంపిణీ చేశారు. లబ్ధిదారులకు నేరుగా గ్యాస్ సిలిండర్ లను ఆయన అందించారు. వైసిపి ఐదేళ్ళ పాలనలో 11లక్షల కోట్ల అప్పు చేసి వెళ్లిందని అయినా ముఖ్యమంత్రి చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని మోడీ సహకారంతో ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు దీపం 2.0 అమలు చేస్తున్నారని ఆయన చెప్పారు. మార్చి వరకు అర్హులైన ప్రతి మహిళా గ్యాస్ సిలిండర్ ను బుక్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. మూడు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 12లక్షల మంది గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్నారని ఆయన చెప్పారు. గ్యాస్ సిలిండర్ డెలివిరి అయిన వెంటనే నగరాల్లో 24గంటల్లో పల్లెల్లో 48 గంటల్లో లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో డబ్బు జమ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ వాటాను నేరుగా లబ్దిదారుల ఖాతాలో పడేలా ప్రధాని ఉజ్జ్వల యోజన పథకంలో మార్పులు చేసి వచ్చే ఏడాది నుంచి అందిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్లు, సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేస్తున్నారని వీటిని మహిళలు నమ్మరాదని రాష్ట్ర మంత్రి నాదేండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. ఒక్క పౌరసరఫరాల శాఖలోనే రైతులకు 1,674కోట్ల బకాయిలను వైసిపి ప్రభుత్వం పెడితే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే చెల్లించామని ఆయన తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్ అమలు చేయాలని ఎన్డీఏ కూటమి నిర్ణయించి ముందుకుపోతున్నట్లు ఆయన చెప్పారు. పెంచిన పెన్షన్ ను ఒకటవ తేదీనే అందిస్తున్నామని అలాగే దీపం 2 ను సైతం రాష్ట్రంలో గ్యాస్ కార్డ్, రైస్ కార్డ్, ఆధార్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి అందిస్తామని ఆయన తెలిపారు. మహిళా సాధికారత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు దీపం 2.0 అమలు చేస్తున్నారని ఆయన చెప్పారు. దీపం 2 అమలుకు ఏడాదికి 2,640 కోట్లు అవుతుంటే ఐదేళ్ళకు 13వేల కోట్ల రూపాయలు ఈ పథకం కింద ప్రభుత్వం వ్యయం చేయనున్నట్లు ఆయన వివరించారు. మహిళలు ప్రతిపక్షం చేస్తున్న విమర్శలను పట్టించుకోకుండా ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆశ్వీరదించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలతో కొత్త రేషన్ కార్డులను అందించే ప్రక్రియ కొనసాగుతుందని త్వరలో వాటిని అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్, కమిషనర్ నారపురెడ్డి మౌర్య, టిడిపి పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, పుష్పావతి, మహేష్ యాదవ్, బుల్లెట్ రమణ, కేవి రమణ, మునిశేఖర్ రాయల్, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, ఆరణి శివ కుమార్, పొలకల మల్లిఖార్జున్, రాజారెడ్డి, ఆకేపాటి సుభాషిణి, కీర్తన, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి వరప్రసాద్ పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

'సమస్యల పరిష్కారానికే గ్రామసభలు'

ప్రజాశక్తి -కోట : ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు టీడీపీ కూటమి ప్రభుత్వం గ్రామసభలను నిర్వహిస్తుందని తహశీల్దార్ కటారి జే జే రావు చెప్పారు.ఈ సందర్భంగా శనివారం కోట మండలంలోని ఉత్తమనెల్లూరు పంచాయతీలో స్థానిక టీడీపీ సీనియర్ల నాయకులు పొక్కాళి బ్రదర్స్ సుధాకర్ శెట్టి, బాలాజీ శెట్టి ల ఆధ్వర్యంలో భూ రీ సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జే జే రావు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం,అదేవిదంగా అవసరమైన పనుల కోసంగా 23 అర్జీలను అధికారులు స్వీకరించారు.అనంతరం తహశీల్దార్ జయ జయ రావు మాట్లాడుతూ అర్జీలను పరిశీలించి సత్వరమే సమస్యలుకు పరిస్కారం చూపతామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చామన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు పొక్కాళి బాలాజీ శెట్టి మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వంలో పంచాయతీలు అభివృద్ధి కాకుండా ప్రజల సమస్యలుకు పరిస్కారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గోపిరెడ్డి,తదితర అధికారులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలోనే రోడ్లకు మహర్దశ: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: కూటమి ప్రభుత్వంలోనే రోడ్లకు మహర్దశ అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని రోడ్ల మరమ్మతు పనులను స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శనివారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఆ యన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలు సౌకర్యవంతమైన ప్రయాణం సాగించాలన్న గొప్ప లక్ష్యంతో రోడ్ల మరమ్మతులకు రూ.700 కోట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. స్వర్ణముఖి నది ప్రక్షాళనకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

మురుగు కాలువల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -రామచంద్రాపురం(పాకాల): ఎన్నికల మ్యానీ ఫెస్టో లో పొందుపరిచిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికే ప్రారంభించినట్లు వీటితో పాకాల రూపు రేఖలు మారనున్నాయని చంద్రగిరి ఎమ్మెల్యే పులి వర్తి నాని అన్నారు. శనివారం ఎమ్మెల్యే స్థానిక కూటమి పార్టీల నాయకులతో ప్రజా ప్రతినిధుల తో కలిసి బొమ్మాయిగారి పల్లిలో నూతన జిమ్‌ను ప్రారంభించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకి స్థానిక నాయకులు యువత మహిళలు గజమాలలతో సత్కరించి శాలువాలు కప్పి అపూర్వ స్వాగతం పలికారు. రిబ్బన్ కత్తిరించి జిమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఆరోగ్య అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపడు తున్నామన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన జిమ్మును అందరూ సద్వినియోగం చేసుకొని శారీరక దారుఢ్యాన్ని పెంచు కోవాలని సూచించారు. అనంతరం బొమ్మయ్య కుంట, సీఐ ఆఫీసు, భారతంమిట్ట 7వ క్రాస్ లో సుమారు 1 కోటి 17 లక్షల రూపాయలతో డ్రైనేజ్ కాలువలు సిసి రోడ్లు వంటి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. పాకాల బజారు వీధిలోని చౌక దుకాణంలో లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే నాని స్వయంగా పంపిణీ చేశారు. చౌక దుకాణ డీలర్లు ప్రజలకు ప్రభుత్వం అందించే అన్ని సరుకులను క్రమం తప్పకుండా పంపిణీ చేయాలని ఇందులో ఏదైనా తేడా జరిగితే కఠిన చర్యలు తప్పవని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి పార్టీల నాయకులు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

సభ్యత్వంతో బహుళ ప్రయోజనాలు: టిడిపి

ప్రజాశక్తి -కోట : టిడిపి సభ్యత్వంతో ప్రజలకు బహుళ ప్రయోజనాలు ఉంటాయని టీడీపీ సీనియర్ నాయకులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం కోట మండలంలోని ఉత్తమ నెల్లూరు, ఇళ్లకూరు పాడు, ఉచ్చురువారిపాలెం గ్రామాల్లో టీడీపీ సభ్యత్వ నమోదును నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరు సభ్యత్వం చేసుకుంటే చాలా రకాలుగా ఉపయోగాలు ఉంటాయని అన్నారు. ఆయా కుటుంబానికి పూర్తి భరోసా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పొక్కాళి బాలాజీ శెట్టి, జంగిటి కృష్ణయ్య, తీగల సురేష్ బాబు, కొట్టారెడ్డి, వాకా విజయభాస్కర్ రెడ్డి, కొనిశెట్టి రమేష్, పిండి వెంకటకృష్ణయ్య, జరుగుమల్లి కోటేశ్వరరావు లు ఉన్నారు.

సత్వర న్యాయం అందించాలి: జడ్జి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : ప్రజలకు సత్వర న్యాయం అందించాలని జిల్లా జడ్జి భీమారావు అన్నారు. శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ నేతలు జిల్లా జడ్జిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. శనివారం సబ్ కోర్టు పరిశీలనకు విచ్చేసిన సందర్భంగా భీమారావు ను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు న్యాయవాదులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పబ్లిక్ ప్రోసిక్యూటర్లు కన్నలి ప్రభాకర్, కొండేటి కుమార్, న్యాయవాదులు వేడం మల్లికార్జున, గుమ్మడి శేఖర్ పాల్గొన్నారు.

జిల్లా జడ్జి భీమారావు సన్మానిస్తున్న బార్ అసోసియేషన్

చెంచయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని చిల్లకూరు గ్రామం వడ్డీపాలెంలో పది రోజుల క్రితం మరణించిన బండి చెంచయ్య కుటుంబాన్ని శనివారం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎంపీ గురుమూర్తి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి .సంజీవయ్య, మాజీ ఎన్‌డి సిసిబి ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిలు ఆ కుటుంబానికి లక్ష రూపాయలు చెక్కు అందించారు. అనంతరం సత్యనారాయణ రెడ్డి నివాసం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాకాణి గోవర్ధనరెడ్డి మాట్లాడుతూ గడచిన అయిదు నెలల్లో టిడిపి మహిళలుపై అఘాయిత్యాలు, దౌర్జన్యాలు పరాకాష్టకు చేరాయని రాష్ట్ర స్థాయిలో గుర్తింపు ఉన్న వ్యక్తి జిల్లా స్థాయి పదవులు నిర్వహించిన వ్యక్తి ఇంటికి తాళాలు వేసే ప్రయత్నం చూస్తుంటే టిడిపి ఎలాంటి విధానం అనుసరిస్తుందో అర్థమవుతుందన్నారు. వైసిపి ప్రధాన నాయకులను భయభ్రాంతులకు గురి చేసి పార్టీని బలహీనపరుస్తోందనుకోవడం వారి మూర్ఖత్వం అని ఇలాంటి చర్యలకు ఎప్పుడూ భయపడేది లేదని సమయం వచ్చినప్పుడు తగిన బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుచూ మండలంలో గత ఎన్నికల్లో మా సత్తా చాటామని కొత్తగా చెప్పవలసిన అవసరం లేదని రాబోయే స్థానిక ఎన్నికలు మా పార్టీ సత్తా చూపిస్తామని ఆయన సవాల్ విసిరారు. టిడిపి ముఖ్యమంత్రి చెప్పిన దానికి భిన్నంగా ఇక్కడ విధివిధానాలు ఉన్నాయని ప్రతి ఊరిలో బెల్ట్ షాపులు ఏరులై పారుతున్నాయని వాటికి సహకరించనందు వల్లే తమపై దాడులకు దిగుతున్నారన్నారు. బెల్ట్ షాపుల నియంత్రణలో ప్రభుత్వ పథకాలు అమలు అయ్యేందుకు నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఒక ప్రణాళిక ప్రకారం ఎదుర్కొని ప్రజా సంక్షేమానికి తోడ్పడతామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి నన్ను ప్రిస్కిల్లా, నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మంత్రి నాదెండ్ల మనోహర్‌కు స్వాగతం పలుకుతున్న వినుత కోటా

నాదెండ్లకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ కు స్థానిక రేణిగుంట విమానాశ్రయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి వినుత కోటా శనివారం ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు నాదెండ్లకు భారీ గజ మాలతో స్వాగతం పలికి తిరుపతి పర్యటనకు ఏర్పాట్లు చేశారు.

పార్టీలకు అతీతంగా మండల అభివృద్ధి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -రామచంద్రాపురం (పాకాల): పార్టీలకు అతీతంగా పాకాల మండలాన్ని అభివృద్ధి చేయడానికి నిరంతరం కలిసి పని చేద్దామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పిలుపు నిచ్చారు. పాకాల మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ లోకనాథం అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే నానికి అధికారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ముందు కార్యదర్శులను, అధికారులను పరిచయం చేసుకున్నారు. పారిశుధ్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. మండలంలో తాగునీటికి, వైద్యానికి ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన నిధుల కోసం నివేదికలు తయారుచేసి తనకు అందివ్వాలని కోరారు. గత ప్రభుత్వ పాలనలో దురాక్రమణకు గురి అయిన ప్రభుత్వ భూముల వివరాలను తనకు అందించాలన్నారు. గతంలో ఎన్నో అవినీతి అక్రమణలు చోటుచేసుకున్నాయని వాటికి కొంతమంది అధికారులు కూడా ప్రోత్సహించారని ఆ విషయాలను పరిశీలిస్తామని తెలిపారు. పాకాల మండలంలో డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలకుండా చూడాలని అధికారులను కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలు రైతులకు వివరించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. గుంతల రహిత రహదారి ఏర్పాటుకు పాకాల మండలం నుంచి శ్రీకారం చుట్టామన్నారు. దీని ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చునని తెలిపారు. మండలంలో విద్యుత్ శాఖ అధికారులు 79 ట్రాన్స్ ఫార్మలకు ఒకటి మాత్రమే ఏర్పాటు చేశారని, మిగిలిన వాటిని త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. ఇ-పాలగుట్టపల్లి గ్రామంలో విద్యుత్ సమస్య వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఆ సమస్యను సత్వరమే పరిష్కరించేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు ఇంకా ఎవరైనా వైసిపి భ్రమలో ఉంటే మారాలని లేకుంటే వేరే దగ్గరికి బదిలీ అయి వెళ్ళవచ్చు అన్నారు. పలువురు అధికారులు సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు అవటం ఎమ్మెల్యే దృష్టికి వచ్చింది. దీంతో మండల సర్వసభ సమావేశానికి గైర్హాజరు అయిన వారికి మేమో జారీ చేయాలని, జాబితాను కలెక్టర్ కు పంపాలని ఎంపిడిఓ కు అదేశాలు జారీ చేశారు. కూటమి పాలన తర్వాత 939 ఇంటి పట్టాలు మంజూరు చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అదే సమయంలో బినామీ పేర్లతో ఇంటి పట్టాలను పొందిన అనర్హులను గుర్తించాలని అధికారులకు తెలిపారు. తన సొంత మండలమైన పాకాల అభివృద్ధికి తన సొంత నిధులు ఖర్చు పెట్టనున్నట్లు ఎమ్మెల్యే నాని ప్రకటించారు. దీపం 2 పథకం ద్వారా పాకాల మండలానికి 16,000 మంది లబ్ధిదారులకు ఉచితంగా సిలిండర్లు అందించిన ఘనత చంద్రబాబు దే నని నాని చెప్పారు. పింఛన్ల విషయంలో ఎవ్వరూ అపోహలు నమ్మవద్దన్నారు. మండలంలో మహిళలకు కుట్టు మిషను ద్వారా ఉపాధి కల్పిస్తామన్నురు. పాకాల రైల్వే స్టేషన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని